క్లుప్తంగా

ప్రకృతి వ్యవసాయం రాజమార్గం


మర్లపాడులో పంటలను పరిశీలిస్తున్న యూనిట్ ఇన్‌చార్జి వెంకట్రావు

టంగుటూరు: ప్రకృతి వ్యవసాయంతో అధిక రాబడికి రాజమార్గమని యూనిట్టు ఇన్‌చార్జి వెంకట్రావు అన్నారు. మండలంలోని కొణిజేడు, మర్లపాడు గ్రామాల్లో ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో సాగు చేస్తున్న వివిధ రకాల పంటలను శనివారం వెంకట్రావు పరిశీలించారు. ప్రకృతి వ్యవసాయంతో పండించిన ఆహార ఉత్పత్తులను తీసుకుంటే వ్యాధుల బారిన పడకుండా ఉంటామన్నారు.

అయ్యప్ప హుండీ ఆదాయం రూ.1.35 లక్షలు


హుండీ లెక్కిస్తున్న కమిటీ సభ్యులు

పామూరు: పామూరులోని అయ్యప్ప ఆలయంలో ఆలయ చైర్మన్ గుత్తి వెంకట రాజా అధ్యక్షతన శనివారం హుండీ లెక్కింపు నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ రాజా మాట్లాడుతూ 2023లో హుండీ ద్వారా ఆలయానికి రూ.1,35,270 ఆదాయం వచ్చినట్లు తెలిపారు. కావిటి సుబ్బయ్య, మల్లికార్జున, సురేష్, యాటా రాఘవులు, పలువురు పాల్గొన్నారు.

ఘనంగా న్యూ ఇయర్ వేడుకలు


నూతన సంవత్సర వేడుకలు

సింగరాయకొండ: స్థానిక మదర్ లాండ్స్ సొసైటీ కార్యాలయంలో శనివారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రాజెక్టు మేనేజర్ శుభకిరణ్ మాట్లాడుతూ కోవిడ్‌ను సమర్థవంతంగా ఎదుర్కొన్నామని రాబోయే రోజుల్లో కోవిడ్ కొత్త వేరియంట్ జెన్–1 ను సమర్థవంతంగా ప్రజలు తగిన జాగ్రత్తలు పాటించి పారదోలాలని సూచించారు. నూతన సంవత్సర కేక్ కట్ చేశారు. శ్రీధర్, ఆశ సంధ్య, నాగమణి, హైమావతి, సుభాషిణి, సునీత పాల్గొన్నారు.

బీసీల రాజ్యాధికార యాత్రకు తరలిరండి


పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయికులు

ఉలవపాడు: బీసీల రాజ్యాధికారం కోసం మరో స్వాతంత్ర పోరాట రథయాత్రను విజయవంతం చేయాలని రాష్ట్ర బీసీ కార్యదర్శి గురజాల ప్రసాదరావు అన్నారు. ఉలవపాడులో శనివారం యాత్ర పోస్టర్‌ను ఆవిష్కరించారు. యాత్ర ఆదివారం ఉలవపాడుకు వస్తుందని తెలిపారు. ఇచ్ఛాపురం నుంచి తిరుపతి వరకు బీసీలను చైతన్యపరచడానికి యాత్రను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బీసీ నాయకులు సురేష్, వెంకటేశ్వర్లు, కిశోర్‌లు పాల్గొన్నారు.

మద్యం బాటిళ్ల పట్టివేత


స్వాధీనం చేసుకున్న మద్యం సీసాలు

ఉలవపాడు: అక్రమంగా మద్యం అమ్ముతున్న ఇద్దరు వ్యక్తులకు పోలీసులు శనివారం పట్టుకున్నారు. మండల పరిధిలోని రామాయపట్నంలో చెనికల వెంకటేశ్వర్లు వద్ద నుంచి 34 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు. వాక గ్రామంలో మద్యం అమ్ముతున్న పొడ మేకల చెంచయ్య వద్ద నుంచి 15 సీసాలు స్వాధీనం చేసుకున్నారు. వీరిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరచనున్నట్లు తెలిపారు.

కారుమంచిలో రాష్ట్ర స్థాయి డాన్స్ పోటీలు

టంగుటూరు: సంక్రాంతి పండగ సందర్భంగా సంక్రాంతి గ్రామ కమిటీ ఆధ్వర్యంలో టంగుటూరు మండలం లోని కారుమంచి గ్రామంలో రాష్ట్ర స్థాయి డాన్స్ పోటీలు నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు నీరుకొండ సింగయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.రూ. 50 వేలు, రూ. 40 వేలు, రూ. 30 వేలు, రూ. 20 వేలు వరుస బహుమతులుగా ఇస్తున్నట్లు తెలిపారు.వివరాలకు 9490971234, 8096551230 నంబర్లను సంప్రదించాలన్నారు.

క్రీడలు ఐక్యతను పెంపొందిస్తాయి


విజేతలకు బహుమతులు, ట్రోఫీని అందజేస్తున్న చైర్మన్ గఫార్, జెడ్పీటీసీ కస్తూరిరెడ్డి


టంగుటూరు: మ్యాచ్ అనంతరం విన్నింగ్ టీమ్ మర్లపాడు వీఎస్‌సీసీతో పీఈటీ, పంచాయతీ కార్యదర్శి


జరుగుమల్లిలో వాలీబాల్ తిలకిస్తున్న ఎంపీడీఓ


క్రికెట్ మ్యాచ్‌లో సత్తా చాటిన క్రీడాకారులు ఎస్.ఎస్ శాస్త్రి, అయ్యప్ప

కనిగిరి రూరల్: క్రీడలు యువత, విద్యార్థుల్లో ఐక్యతను, ఏకాగ్రతను పెంపొందిస్తాయని మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్ అన్నారు. నియోజకవర్గ స్థాయి ప్రకాశం క్రికెట్ లీగ్ బై మాగుంట టీ టెన్ క్రికెట్ పోటీల్లోని విజేతలకు శనివారం బహుమతులను అందచేశారు. అనంతరం జరిగిన సభలో జెడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి మాట్లాడుతూ గ్రామీణ క్రీడలను ప్రోత్సహించేందుకు ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి క్రికెట్ పోటీలు నిర్వహించడాన్ని కొనియడారు. క్రీడా పోటీల్లో గెలుపు ఓటముల సహజమన్నారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ పెరుగు మురళీకృష్ణా, వైస్ చైర్మన్ పులి శాంతి గోవర్ధన్, కౌన్సిలర్లు దేవకి రాజీవ్, తిరుపతయ్య, దాసరి మురళీ, శ్రీ రాం సతీష్, పార్టీ యూత్ అధ్యక్షుడు డాక్టర్ రసూల్, మాజీ ఎంపీటీసీ వీరంరెడ్డి బ్రహ్మరెడ్డి, క్రికెట్ అసోసియేషన్ జోనల్ ఇన్‌చార్జి వెంకటాద్రిరెడ్డి, పెద్దిరెడ్డి, యాళ్ల కృష్ణారెడ్డి, యశ్వంత్, సుబ్బారెడ్డి, స్థానిక నాయకులు పాల్గొన్నారు. నియోజకవర్గ స్థాయిలో జరిగిన క్రికెట్ పోటీల్లో 32 టీంలు పాల్గొన్నాయి. ఫైనల్‌లో హెచ్‌సీసీ బాయ్స్ విన్నర్‌గా నిలవగా, రన్నర్స్‌గా మార్‌వెల్ కనిగిరి టీం నిలిచింది. విన్నర్ టీంకు రూ.50 వేలు, రన్నర్ టీంకు రూ.30 వేలు బహుమతులు, ట్రోఫీ, మెమోంటోలను అందచేశారు. బెస్ట్ బ్యాట్స్‌మెన్ యోహోవా, బెస్ట్ బౌలర్ శైలేష్, బెస్ట్ ఫీల్డర్ ప్రవీణ్‌రెడ్డి, బెస్ట్ ప్లేయర్ ఈ రవిలకు ఒక్కొక్కరికి రూ.5 వేల ప్రోత్సాహక బహుమతులు అందజేశారు.

పామూరు: మండలంలోని 19 గ్రామ సచివాలయాల పరిధిలో ఆడుదాం ఆంధ్రా పోటీలు ఉత్కంఠగా సాగుతున్నాయి. పోటీలకు పెద్ద సంఖ్యలో క్రీడాకారులు హాజరుకావడంతో పండుగ వాతావరణం నెలకొంది. ముఖ్యంగా కబడ్డీ, ఖోఖో, క్రికెట్ పోటీలు క్రీడాకారులు, ప్రేక్షకుల్లో ఉత్సాహాన్ని నింపుతున్నాయి. తహసీల్దార్ ఆవుల సురేష్, ఎంపీడీఓ ఊట్ల శ్రీనివాసులు మాట్లాడుతూ క్రీడలు గ్రామీణుల్లోని క్రీడా నైపుణ్యాన్ని వెలికితీస్తున్నాయన్నారు. పోటీలను ఈఓఆర్డీ కేఎన్.శ్రీనివాసరావు, ఎంఈఓ గరికపాటి కరుణకుమారి, పంచాయతీ పీఎస్‌లు సమీక్షిస్తున్నారు.

ఉత్సాహంగా ఆడుదాం ఆంధ్ర

టంగుటూరు: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆడుదాం ఆంధ్రా క్రీడా సంబరాలు శనివారం ఉత్సాహంగా జనాల కేరింతల మధ్య ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా గ్రామ స్థాయిలో క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించటమే ప్రభుత్వ లక్ష్యమని మర్లపాడు పంచాయతీ కార్యదర్శి షేక్ జబీనా పేర్కొన్నారు. ఇందులో భాగంగా కొణిజేడు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో మర్లపాడు పల్లె టీం, మర్లపాడు వీఎస్‌సీసీ టీం మధ్య క్రికెట్ పోటీ నిర్వహించారు. ఈ ఆటలో మర్లపాడు పల్లె టీం పైన మర్లపాడు వీఎస్‌సీసీ టీమ్ 8 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో మర్లపాడు పల్లె టీం నిర్ణీత 10 ఓవర్లలో 46 పరుగులకు ఆలౌట్ అయింది. అనంతరం బ్యాటింగ్ దిగిన మర్లపాడు వీఎస్‌సీసీ టీం నిర్ణీత 8.4 ఓవర్లకి 2 వికెట్ల నష్టపోయి 47 పరుగులు సాధించి ఘన విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో మర్లపాడు వీఎస్‌సీసీ టీంలో అయ్యప్ప 3 వికెట్లు తీసి, 11 పరుగులు, ఎస్ఎస్ శాస్త్రి 1 వికెట్ తీసి, 18 పరుగులు సాధించి టీంకు విజయాన్ని అందించారు. మ్యాచ్ అనంతరం కొణిజేడు గ్రామ నాయకులు మాట్లాడుతూ క్రీడల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సాహిస్తుందని, అనంతరం క్రీడాకారులకు క్రికెట్ కిట్స్ అందజేశారు. మ్యాచ్‌లు తిలకించటానికి వేల సంఖ్యలో క్రీడా అభిమానులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

అలాగే టంగుటూరు 4వ సచివాలయం పరిధిలో క్రికెట్ పోటీలు నిర్వహించారు, సచివాలయం నుంచి ఒక టీం విజయం సాధించింది. అలాగే జమ్ములపాలెం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మహిళలకు కబడ్డీ పోటీలు నిర్వహించారు.

జరుగుమల్లి: ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో క్రీడాకారులు పథకాలు సాధించాలని ఎంపీడీఓ కె. జలజాక్షి పేర్కొన్నారు. మండల కేంద్రమైన జరుగుమల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా స్థలం లో వాలీబాల్ ఆటను శనివారం ఎంపీడీఓ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ క్రీడలలో రాణించి పాఠశాలకు ఉన్న ఊరుకి పేరు ప్రతిష్టలు తీసుకురావాలన్నారు. మండల విద్యాశాఖాధికారి డోలా శ్రీనివాసులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మర్రిబోయిన శ్రీనివాసరావు, పీడీ ఎన్‌టీ ప్రసాద్, సచివాలయ కార్యదర్శి రామ్మోహన రావు, వీఆర్‌ఓ లక్ష్మి, పాఠశాల ఉపాధ్యాయులు, పాల్గొన్నారు. అలాగే తాటికొండ రామచంద్రరావు పచ్చవ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రారంభించారు.చాగంటి హేమంత్ కుమార్ జట్టు విజయం సాధించారు. హెచ్ఎం ఏ. వెంకటేశ్వర్లు, పచ్చవ సర్పంచ్ కొండాబత్తిన కిష్టయ్య, కార్యదర్శులు పోకూరి అశోక్ కుమార్, నవలం శాంతి, పీడీ రమేష్ క్రీడాకారులు పాల్గొన్నారు.

బడుగుల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్
- ఏకలవ్యుడి స్ఫూర్తితో ముందుకు సాగుదాం


ఏకలవ్యుని విగ్రహ ఆవిష్కరణలో ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్, గిరిజన సమాఖ్య నాయికులు

కనిగిరి రూరల్: వెనుకబడిన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన చేస్తున్నారని ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. స్థానిక ఆర్అండ్‌బీ అతిథి గృహం వద్ద ఏకలవ్యుని విగ్రహాన్ని ఎమ్మెల్యే బుర్రా శనివారం ఆవిష్కరించారు. అనంతరం జె.ప్రసాద్‌రావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ మాట్లాడుతూ బలహీన వర్గాలను రాజ్యాధికారంలో భాగస్వామ్యులను చేసిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదేనని కొనియాడారు. ఏకలవ్యుని విగ్రహ ఆవిష్కరణను నిలిపేందుకు కొన్ని దుష్టశక్తులు అనేక కుట్రలు చేసినా.. దాన్ని ఎదురించి తాను పెట్టించానని వివరించారు. గిరిజన వర్గాలు ఏకలవ్యుడి స్ఫూర్తితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఏకలవ్యుని జీవితం నేటి యువతకు ఆదర్శనీయమన్నారు. గిరిజనులంతా ప్రభుత్వ పథకాలను, రాయితీలను సద్వినియోగం చేసుకుని మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. రాష్ట్ర ఎరుకుల హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు మోహన్ కుమార్ ధర్మ మాట్లాడుతూ రాష్ట్రంలో గిరిజనులంతా ఆర్థికంగా, సామాజికంగా మరింత అభివృద్ధి చెందాల్సిన ఆవశ్యకతను తెలిపారు. ఆల్ ఇండియా ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జగన్నాథం ప్రసాద్‌రావు మాట్లాడుతూ కనిగిరిలో ఏకలవ్యునికి విగ్రహ ఏర్పాటుకు ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ అందించిన సహకారాన్ని కొనియడారు. మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్, ఏఎంసీ చైర్మన్ సీహెచ్ సాల్మన్, ఎంపీపీ దంతులూరి ప్రకాశం, వాసవీ సత్రసముదాయ జాతీయ అధ్యక్షుడు దేవకి వెంకటేశ్వర్లు, పార్టీ రాష్ట్ర కార్యదర్శి పెరుగు మురళీ కృష్ణా, శ్రీరాం సతీష్, నాగేశ్వరరావు, జెడ్పీటీసీలు మేకల శ్రీను, ఓకే రెడ్డి, వైస్ ఎంపీపీ ప్రతాప్ రెడ్డి, పార్టీ పట్టణ అధ్యక్షుడు రంగనాయకులరెడ్డి, ఎంపీడీఓ జేవీబీ మల్లికార్జునరావు, కమ్మనీతి వెంకటేశ్వర్లు, గిరిజన సమాఖ్య సంఘం అధ్యక్షుడు శ్రీరామ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు


సంక్షేమ పథకాల లబ్ధి వివరాల బుక్‌లెట్ అందజేస్తున్న ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్

సీఎస్‌పురం(పామూరు): అర్హతే ప్రామాణికంగా పేదలందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడంతో పాటు క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించి మెరుగైన పాలన అందించేందుకే గడప గడపకు మన ప్రభుత్వం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్ అన్నారు. మండలంలోని నల్లమడుగుల సచివాలయం పరిధిలోని నల్లమడుగులలో శనివారం సాయంత్రం గడప గడపకు మన ప్రభుత్వం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుర్రా స్థానిక ప్రజాప్రతినిదులు, నాయకులు ఇంటికి వెళ్లి ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాలను వివరించారు. గ్రామానికి చెందిన కొందరు నివేశనా స్థలాలు ఇప్పించాలని, కాలనీలు మంజూరుచేయించాలని కోరారు. మరికొందరు గ్రామాల్లో అంతర్గత సీసీరోడ్లు వేయించాలని, ఎమ్మెల్యేదృష్టికి తేగా ప్రస్తుతం సచివాలయ పరిదిలో గడప గడపకు కార్యక్రమం పూర్తయిన వెంటనే రూ.20 లక్షల సచివాలయ నిధులతో ప్రాధాన్యతా క్రమంలో సీసీరోడ్ల నిర్మాణం, ఇతర అభివృద్ధి పనులు చేపట్టి వాటిని త్వరితగతిన పూర్తిచేసి శాశ్వత ప్రాతిపదికన సమస్యలను పరిష్కరిస్తామన్నారు. పథకాలకు అర్హత ఉన్న ఒక్కరుకూడా పథకాలకు దూరం కాకుండా చూడాలని, సచివాలయ వ్యవస్థ, వలంటీర్ల వ్యవస్థద్వారా స్థానిక ప్రజాప్రతినిధులు ప్రజలకు మరింత మెరుగైన సేవలందించాలని నాయకులకు సూచించారు. జెడ్పీటీసీ మేకల శ్రీనివాసులుయాదవ్, వైస్ ఎంపీపీ దుగ్గిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, ఈఓపీఆర్‌డీ కె.సుందరరామయ్య, పార్టీ మండల అధ్యక్షుడు భవనగిరి వెంకటయ్య, జేసీఎస్ మండల కన్వీనర్ బైరెడ్డి తిరుపతిరెడ్డి, ముడుమాల నారాయణరెడ్డి, ఎంపీటీసీ రాములమ్మ, సర్పంచ్ సూరిపోగు రాజమ్మ, భైరవకోన ఆలయ చైర్మన్ సిద్దు రమణారెడ్డి, నారాయణ స్వామి ఆలయ మాజీ చైర్మన్ దుగ్గిరెడ్డి జయరెడ్డి, సిద్దు వెంకటరెడ్డి, యూత్ మండల అధ్యక్షుడు బొర్రాజు రమణయ్య, సూరిపోగు ఆంథోని, మేడబోయిన అటేలయ్య, ఏఎంసీ డైరెక్టర్ కే.రమణారెడ్డి, ఇండ్లా బాలయ్య, షేక్.హుస్సేన్, మితికాల గురవయ్య, కె.ప్రసాద్, బ్రహ్మారెడ్డి, కొండా ప్రతాప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. తొలుత రామాలయంలో పూజలు నిర్వహించారు. అనంతరం దివంగత సీఎం డాక్టర్ వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

నూతన సంవత్సర వేడుకల్లో నిబంధనలు పాటించాలి


సీఐ దాచేపల్లి రంగనాథ్


పీసీపల్లి: గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎస్సై కోటయ్య

పామూరు: నూతన సంవత్సర వేడుకలను ప్రజలు నిబంధనలకు లోబడి నిర్వహించుకోవాలని, ఎక్కడైనా నిబంధనలను అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటామని సీఐ కాటూరి శ్రీనివాస రావు అన్నారు. స్థానిక సర్కిల్ కార్యాలయంలో శనివారం ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఎస్పీ మలికాగర్గ్ ఆదేశాలతో నూతన సంవత్స వేడుకలపై ప్రత్యేక నిఘా టీంలను ఏర్పాటు చేశామన్నారు. నూతన సంవత్సర వేడుకల్లో రోడ్లపై డ్యాన్స్‌లు, వేడుకలు, పార్టీలు నిషిద్ధమన్నారు. ప్రజలకు ఇబ్బంది కలిగించేలా రాత్రిళ్లు బాణసంచా కాల్చడం, డీజే వంటి సౌండ్ సిస్టంలను వినియోగించవద్దన్నారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం, అల్లర్లు చేయడం, మద్యం సేవించి బైక్‌రేసింగ్‌లను సహించేది లేదని హెచ్చరించారు. దుకాణాలు, దాబా హోటళ్లు నిర్దేశిత సమయం వరకే నిర్వహించుకోవాలన్నారు.

శాంతి భద్రతలకు విఘాతం కల్గిస్తే చర్యలు

పీసీపల్లి: మండలంలోని శాంతి భద్రతలకు విఘాతం కల్గిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై జి. కోటయ్య తెలిపారు. శనివారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ నూతన సంవత్సరం రోజు సంతోషంగా జరుపుకోవాలని, బార్లు, రెస్టారెంట్లు పోలీసులు తెలిపిన నిబంధనల మేరకు నడపాలన్నారు. యువకులు బైక్ సైలెన్సర్లు పీకివేసి వివాదాలు సృష్టిస్తే క్రిమినల్ తీసుకుంటామన్నారు. అనంతరం మారెళ్ల, పోతవరం గ్రామాల్లో ప్రజలతో సమావేశం నిర్వహించారు. రానున్న ఎన్నికల్లో రెండు గ్రామాల్లో ఎటువంటి వివాదాలకు తావివ్వదని, ప్రశాంతమైన వాతావరణ కల్పించాలని కోరారు. అదేవిధంగా సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు.

న్యూ ఇయర్ నిబంధనలు తప్పనిసరి

సింగరాయకొండ: నూతన సంవత్సర వేడుకల్లో పోలీసు వారి నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని అతిక్రమించిన వారిపై కేసులు నమోదు చేస్తామని సీఐ దాచేపల్లి రంగనాథ్ శనివారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. సీఐ రంగనాథ్ మాట్లాడుతూ సర్కిల్ పరిధిలోని సింగరాయకొండ, టంగుటూరు, జరుగుమల్లి మండలాల ప్రజలు ఎటువంటి అనుమతులు లేకుండా రోడ్లపై వేడుకలు జరపరాదని, డీజేలు ఏర్పాటు చేయవద్దని, మోటారు సైకిళ్లను సైలెన్సర్‌లు లేకుండా నడపకూడదని, రెస్టారెంట్లు, డాబాలు సమయపాలన పాటించాలని సూచించారు.

ప్రభుత్వ పథకాలపై అవగాహన అవసరం


గ్యాస్ కనెక్షన్‌లు పంపిణీచేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు

పామూరు: ప్రభుత్వ పథకాలపై ప్రజలు అవగాహన కలిగి పథకాలను ఉపయోగించుకుని అభివృద్ధి పథంలో నడవాలని ఎంపీడీఓ ఊట్ల శ్రీనివాసులు అన్నారు. మండలంలోని బొట్లగూడూరు, కోడిగుంపల గ్రామ పంచాయతీల పరిధిలో శనివారం వికసిత్ భారత్ సంకల్పయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆధునిక వ్యవసాయ పద్ధతులు, వ్యవసాయంలో డ్రోన్ వినియోగం, ప్రభుత్వాలు అందిస్తున్న పలు రకాల సంక్షేమ, అభివృద్ధి పథకాలు వివరించారు. పేద మహిళలకు ఉచిత గ్యాస్ కనెక్షన్‌లను అందజే శారు. నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈఓపీఆర్‌డీ కేఎల్.శ్రీనివాసరావు, ఏవో కంచం రాధ, ఎంపీటీసీ పోలినేని శ్రీనివాసులు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ గోళ్ల రాజ్యలక్ష్మి, బీజేపీ నియోజకవర్గ అధ్యక్షుడు కొండిశెట్టి వెంకటరమణయ్య తదితరులు పాల్గొన్నారు.

వలంటీర్లు సేవా దృక్పథంతో పనిచేయాలి

- ఎంపీపీ దంతులూరి ప్రకాశం


నియామక పత్రాలు అందజేస్తున్న ఎంపీపీ ప్రకాశం

కనిగిరి రూరల్: వలంటీర్లు సేవా దృక్పథంతో పని చేయాలని ఎంపీపీ దంతులూరి ప్రకాశం అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఏరువారి పల్లి, చిన ఇర్లపాడు, చీర్లదిన్నె, బొమ్మిరెడ్డిపల్లి పేరంగుడిపల్లి సచివాలయ పరిధిలోని వలంటీర్లకు శనివారం నియామక పత్రాలు అందచేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ ప్రకాశం మాట్లాడుతూ క్షేత్ర స్థాయి అర్హులైన ప్రతి ఒక్కరికీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అందించాలన్నారు. వలంటీర్లు ప్రభుత్వానికి ప్రజలకు వారథుల్లా పనిచేయాలన్నారు. నిష్పక్షపాతంగా పనిచేసి సంక్షేమ ఫలాలను ప్రతి ఇంటికి చేర్చాలన్నారు. ఎంపీడీఓ జేవీబీ మల్లికార్జునరావు, సీనియర్ అసిస్టెంట్ ఎస్‌కే రహమత్ బాషా తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాలను పరిశీలించిన న్యాక్ టీం


రిపోర్టును ప్రిన్సిపల్‌కు అందిస్తున్న టీం సభ్యులు

ఉలవపాడు: స్థానిక జీవీఎస్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలను న్యాక్ పీర్‌టీం సభ్యులు పరిశీలించారు. టీమ్ చైర్‌పర్సన్ గా హర్యానా చౌదరీలాల్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ అజ్మీర్‌సింగ్, కో ఆర్డినేటర్‌గా ఉత్తరప్రదేశ్‌కు చెందిన గణితం, స్టాటిస్టిక్స్ ప్రొఫెసర్ అజిత్‌పాల్, కో ఆర్డినేట్ మెంబర్‌గా బెంగుళూరుకు చెందిన ఆచార్య యూనివర్సిటీ ఆఫ్ మేనేజ్‌మెంట్ అండ్ సైన్సెస్ ప్రొఫెసర్ కిరణ్‌రెడ్డి కళాశాలను పరిశీలించారు. 28,29 తేదీలలో వారు పూర్వ విద్యార్థులతో కలిసి మాట్లాడారు. వివిధ అంశాలపై విస్తృతంగా చర్చించారు. అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది సమన్వయంతో పనిచేస్తున్నట్లు వారు తెలిపారు. విద్యా వ్యవస్థ మెరుగుపరచడానికి పలు సూచనలు సలహాలు అందించారు. అనంతరం న్యాక్ పీర్ టీం రిపోర్టును ప్రిన్సిపల్‌కు అందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ సుధారాణి సిబ్బంది పాల్గొన్నారు.

4న మండల సమావేశం

పామూరు: మండల సర్వసభ్య సమావేశం జనవరి 4న ఎంపీపీ గంగసాని లక్ష్మి అధ్యక్షతన నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ ఊట్ల శ్రీనివాసులు తెలిపారు. సమావేశానికి జెడ్పీటీసీ, వైస్ ఎంపీపీలు, కోఆప్షన్ సభ్యుడు, ఎంపీటీసీలు, అన్ని గ్రామ పంచాయతీల సర్పంచ్‌లు హాజరుకావాలన్నారు. మండలంలోని అన్ని శాఖల అధికారులు పూర్తి సమాచారంతో సమావేశానికి హాజరు కావాలని కోరారు.

మాలకొండ ఆదాయం రూ.5,56,363

వలేటివారిపాలెం: మండలంలోని మాలకొండ మాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఆదాయం శనివారం రూ.5,56,363 వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి కేబీ శ్రీనివాసరావు తెలిపారు. ఆదాయంలో భాగంగా కుంకుమార్చన రూ.24,960, తలనీలాలు రూ.24,875, ప్రత్యేక దర్శనం రూ.1,45,300, లడ్డుప్రసాదాలు రూ.1,71,530, అన్నదానం రూ.1,53,588, రూమ్ అద్దెలు రూ.22,410 వచ్చినట్లు పేర్కొన్నారు.

రైతు సంఘ మహాసభను జయప్రదం చేయండి


సమావేశంలో మాట్లాడుతున్న శాన్వాజ్

కందుకూరు: జనవరి 2న నెల్లూరులో జరిగే ఏపీ రైతు సంఘం మహాసభను జయప్రదం చేయాలని రైతు సంఘం జిల్లా ఎస్‌కే శాన్వాజ్ అన్నారు. స్థానిక సీపీఐ శనివారం కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతులకు సమస్యలను వెంటనే పరిష్కరించాలని, రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలన్నారు. సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి బి.సురేష్ బాబు, ఎం లక్ష్మీనారాయణ, దుర్గాబాబు, వై ఆనందమోహన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ సంస్థలను కార్పొరేట్లకు కట్టబెడుతున్న కేంద్రం

పామూరు: కేంద్రంలో ప్రధాని నరేంద్రమోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం సరళీకరణ విధానంలో ప్రభుత్వ రంగ సంస్థలను కారుచౌకగా కార్పొరేట్లకు కట్టబెడుతున్నారని సీపీఎం కంట్రోల్ కమిషన్ చైర్మన్ జాలా అంజయ్య అన్నారు. స్థానిక సుందరయ్య భవన్‌లో శనివారం సీపీఎం రాజకీయ శిక్షణ తరుగతులు సీపీఎం సీనియర్ నాయకులు తిరుపతిరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జాలా అంజయ్య సంస్కరణలు–ప్రజలపై ప్రభావం అనే అంశంపై వివరించారు. సీపీఎం పశ్చిమ ప్రకాశం కార్యదర్శి సయ్యద్ హనీఫ్, పార్టీ మండల కార్యదర్శి కె.మాల్యాద్రి, కె.శంకర్, గౌస్‌బాషా, అల్లాభక్షు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీఓగా విజయ బాధ్యతల స్వీకరణ


బాధ్యతలు స్వీకరిస్తున్న ఎన్ విజయ

ఉలవపాడు: మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా ఎన్ విజయ శనివారం బాధ్యతలు స్వీకరించారు. దొర్నాల మండలం నుంచి బదిలీపై ఉలవపాడు వచ్చారు. ఉలవపాడులో ఇన్‌చార్జి భాద్యతలు నిర్వహిస్తున్న ఈఓపీఆర్డీ చెంచమ్మ నుంచి ఆమె పదవీ బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.